TS 24 0026809
ARK MEDIA SUBSCRIBE
నేటి ప్రభాతదర్శిని
మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం
ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి
జాతీయ తెలుగు దినపత్రిక
www.netiprabhatadarshini.in 94932 72754
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 159 | మంగళవారం, జూన్ 30, 2026 | పేజీలు : 02 | వెల రూ. 1.00/-

విలేఖరులు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...
నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..
సంప్ర : 94932 72754

# కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండల కేంద్రంలో 16 లక్షల రూపాయల అంచనా వ్యయంతో వివో మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్






**నేటి ప్రభాతదర్శిని చిగురుమామిడి జూన్ 29 :**

చిగురుమామిడి మండల కేంద్రంలో 16 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భవన నిర్మాణం త్వరితగతిన నాణ్యవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని పొన్నం ప్రభాకర్ మహిళలకు సూచించారు. గ్రామాల్లో సామూహిక భోజనాలు, ఫంక్షన్లో కోసం స్టీలు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశామని, వాటిని టనియోగించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల సమావేశాలకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని అన్నారు.

**చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో నా×= ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఇంటింటికీ కొనసాగుతున్న నా×= ఓటరు సవరణ ప్రక్రియను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (దీూలు), బూత్ లెవల్ ఏజెంట్లు (దీూలు)తో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియపై ఆరా తీశారు. 2002 మరియు 2025 ఓటరు జాబితాలను ప్రామాణికంగా తీసుకుని అర్హులైన ప్రతి ఓటరుకి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి, ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఆర్డీఓ షర్మిల, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**చిగురుమామిడిలో రూ.16 లక్షలతో మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**


**బొమ్మనపల్లిలో నా×= ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో రూ.16 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న వివో మహిళా సమాఖ్య భవనానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవన నిర్మాణాన్ని నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని మహిళలకు సూచిస్తూ, గ్రామాల్లో సామూహిక భోజనాలు, శుభకార్యాల కోసం ప్రభుత్వం పంపిణీ చేసిన స్టీల్ ప్లేట్లు, గ్లాసులను వినియోగించాలని కోరారు. అనంతరం చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న నా×= ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను మంత్రి పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులు (దీూలు), బూత్ లెవల్ ఏజెంట్లు (దీూలు)తో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. 2002, 2025 ఓటరు జాబితాలను ప్రామాణికంగా తీసుకుని అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఆర్డీఓ షర్మిల, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్

**నేటి ప్రభాతదర్శిని పెద్దపల్లి జూన్ 29 :**



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రతిరోజూ సుమారు 1,200 మంది వరకు ఓపీ సేవలను వినియోగించుకుంటున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు తాగునీటిని తప్పనిసరిగా మరిగించి లేదా శుద్ధి చేసి తాగాలని, బయట విక్రయించే కలుషిత ఆహారాన్ని తీసుకోరాదని సూచించారు. భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల వివరాలను వెల్లడించారు. గైనకాలజీ విభాగంలో 9 ప్రసవాలు, ఒక ట్యూబెక్టమీ, ఒక సల్పింజెక్టమీ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించగా, ఆర్థోపెడిక్ విభాగంలో 6, జనరల్ సర్జరీ విభాగంలో 2, ఆప్తమాలజీ విభాగంలో 3 శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఆసుపత్రికి ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయని, వాటి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా ఆసుపత్రి రూమ్ నెం.16లో తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఆసుపత్రి సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, సూచనలు లేదా ఆరోగ్య సమస్యలపై ప్రజలు నేరుగా సంప్రదించవచ్చని, ఫోన్ ద్వారా కూడా ఎప్పుడైనా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి
### అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
### హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేటి ప్రభాతదర్శిని రాజన్న సిరిసిల్ల, జూన్ -29**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్ణీత గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వివరాలు సమీక్షించారు. బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందివ్వాలని ఆదేశించారు . బీఎల్ఓ లు మాత్రమే ఫారాలు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. బీఎల్ఓ లు తప్పనిసరిగా ఐడీ కార్డులు ధరించాలని తెలిపారు.. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సందేహాలు నివృత్తి చేయడానికి 'హెల్ప్ డెస్క్' లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ యాప్ వినియోగించేందుకు అధికారం కేవలం బీఎల్ఓ లకు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. ఓటర్ల నుంచి తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాలు తిరిగి తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.







# విద్యార్థిగా మారి.. పాఠాలు విని

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ

**నేటి ప్రభాతదర్శిని ఎల్లారెడ్డిపేట, జూన్ 29**




నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు బోధన చేస్తున్న తీరును వారితో కలిసి కూర్చుని పరిశీలిస్తూ.. పాఠ్యాంశం విన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోధిస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చున్నారు. పాఠ్యాంశం బోధనను స్వయంగా పరిశీలించారు. పూర్తి అయిన తర్వాత దానిపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా.. ముందుగా మెనూ పరిశీలించి.. సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి. చదువులో రాణించి.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. లైబ్రరీ లో పుస్తకాలతోపాటు దిన పత్రికలు చదవాలని తెలిపారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. పరిశీలనలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



TS 24 0026809
నేటి ప్రభాతదర్శిని
మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి జాతీయ తెలుగు దినపత్రిక
www.netiprabhatadarshini.in 94932 72754



మంగళవారం | హైదరాబాద్
30-06-2026
www.netiprabhathadarshini.com

# జూలై 5లోగా రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి : ఏ ఈ ఓ జ్ఞానేశ్వర్


### కొత్త పట్టాదారులకు అవకాశం



**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి.**

బాన్సువాడ మండలం, కోనాపూర్ అగ్రికల్చర్ క్లస్టర్ పరిధిలో ఇప్పటివరకు రైతుబంధు సహాయం అందని రైతులు, 15-06-2026 వరకు కొత్తగా పట్టా పాస్‌బుక్ పొందిన రైతులు వెంటనే రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని కోనాపూర్ క్లస్టర్ ~ాజూరా జ్ఞానేశ్వర్ తెలిపారు. జూలై 5 దరఖాస్తుకు చివరి తేదీ అని స్పష్టం చేశారు. సోమవారం కోనాపూర్ రైతు వేదికలో ~ాజూరా జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో కొత్తగా పట్టా పాస్‌బుక్ వచ్చిన రైతుల నుండి రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "15 జూన్ 2026 వరకు పట్టా పాస్‌బుక్ పొందిన రైతులు అందరూ తప్పనిసరిగా రైతు నమోదు చేసుకోవాలి. అప్పుడే రైతు భరోసా నిధులు అందుతాయని జూలై 5 తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు" అని తెలిపారు. గతంలో సాంకేతిక కారణాలతో, పట్టా సమస్యలతో రైతుబంధు అందని రైతులు కూడా ఇప్పుడు రైతు వేదికకు వచ్చి తమ పట్టా పాస్‌బుక్, ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్‌లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు నమోదు చేసుకున్న తర్వాతే ప్రభుత్వం నుండి ఎకరానికి సహాయం జమ అవుతుందన్నారు. జూలై 5 లోపు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు వెరిఫై చేసి, అర్హులైన కొత్త రైతులందరికీ రైతు భరోసా పథకం వర్తిస్తుందని ~ాజూరా జ్ఞానేశ్వర్ తెలిపారు. ప్రతి రైతు తమ దరఖాస్తును రైతు వేదికలో ఖవశీ కు దరఖాస్తులను సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్ సెంటర్ ను సందర్శించిన డాక్టర్ ప్రదీప్ కుమార్




**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి**

బాన్సువాడ మండలం హన్మాజీపేట్ పీహెచ్సీ పరిధిలో గల కోనాపూర్ సబ్ సెంటర్ను జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్ కుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. గ్రామంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు 199 ఉండగా 191 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని డాక్టర్ మానస తెలిపారూ. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎం.ఎల్. హెచ్.పి డాక్టర్ +. మానస, ఆరోగ్య కార్యకర్త ఖ. శ్రావణి, అంగన్వాడీ టీచర్ వినయరాణి, ఆశ వర్కర్లు సత్యవతి, అనురాధ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే 26 ఫిర్యాదుల స్వీకరణ: అదనపు ఎస్పీ చంద్రయ్య

**నేటి ప్రభాతదర్శిని రాజన్న సిరిసిల్ల జూన్ 29 :**






రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి మొత్తం 26 ఫిర్యాదులను అదనపు ఎస్పీ చంద్రయ్య స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు తమ వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, ఇతర సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను అందజేశారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన అదనపు ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే విచారణ చేపట్టి, చట్టపరంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడం జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# జిల్లా అభివృద్ధి ప్రగతిని ప్రతిబింబించిన ఛాయాచిత్ర ప్రదర్శన





### ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక విజయాలకు దర్పణంగా ఫొటో ఎగ్జిబిషన్
### ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా ప్రత్యేక అధికారి ప్రశంసలు

**నేటి ప్రభాతదర్శిని జనగామ జూన్ 29 :**

99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు, సాధించిన విజయాలను ప్రతిబింబించే ఛాయాచిత్ర ప్రదర్శనను సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంలతో కలిసి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, కాలేజియేట్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌లో జిల్లాలోని వివిధ శాఖలు గత 99 రోజుల కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను ఛాయాచిత్రాల రూపంలో గల ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పన, ప్రజా సేవల విస్తరణ, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి చర్యలు, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ఫొటోలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా--శిశు సంక్షేమం, పోలీసు, అటవీ, ఉద్యానవనం, క్రీడలు, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, తదితర శాఖలు జిల్లాలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు, సాధించిన పురోగతిని జిల్లా ప్రత్యేక అధికారి పరిశీలించి, ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం అభినందనీయమన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ చర్యలు, వివిధ శాఖల సమన్వయంతో సాధించిన విజయాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా ఇటువంటి ఫొటో ఎగ్జిబిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

### దాతల సహకారంతో 1906 రోజులుగా అన్నార్తులకు పేదలకు అన్నదాన సేవా కార్యక్రమాలు



**నేటి ప్రభాతదర్శిని వేములవాడ జూన్ 29 :**

అన్నపూర్ణే! సదాపూర్ణే! శంకర ప్రాణ వల్లభే! జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాం దేహీచ పార్వతి మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1906 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీగణపతి రాజన్న దినేశ్వర ఆలయాల వద్ద పేదలకు మరియు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం అన్నదాతలుగా ఇట్టేడు శారదాబాయి వర్ధంతి సందర్భంగా వీరి కుమారుడు ఇట్టేడు కిరణ్ కుమార్, శివుడికి ప్రీతికరమైన రోజున పేదలకు అన్నదానం చేయాలని సంకల్పంతో జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు చిన్నారి గాదె నాగ హన్విక పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మ నాన్న గాదె సాయిహరీష్ సాయి లత దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ వాసం మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు





# రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి పదవీ విరమణ మహోత్సవాన్ని విజయవంతం చేయండి

**నేటి ప్రభాతదర్శిని సిరిసిల్ల, జూన్ 29:**

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించే సన్మాన సభను జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యాయ ఐక్యవేదిక కన్వీనర్ మోతీలాల్, కో-కన్వీనర్లు విక్కుర్తి లక్ష్మీనారాయణ, మార్వాడి గంగరాజు పిలుపునిచ్చారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ, జిల్లా ఉపాధ్యాయ సంఘాలన్నీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏకమై ఈ సన్మాన సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు సిరిసిల్లలోని ఎస్ఆర్కే ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.